


# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

NAMASTE TELANGANA

బుధవారం WEDNESDAY 31.7.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4+8 పేజీల నిపుణ ప్రత్యేక అనుబంధం Pages: 12+4 + 8 Pages NIPUNA supplement | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 56 ‖ వెల (Price) రూ.6.50 | ఏకాదశి


బుధవారం, సూర్యోదయం: 5-55, సూర్యాస్తమయం: 6-50. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం గ్రీష్మ రుతువు ఆషాఢ మాసం కృష్ణ పక్షం తిథి: ఏకాదశి పగలు 3-56 వరకు. నక్షత్రం: రోహిణి ఉదయం 10-12 వరకు, తదుపరి మృగశిర. వర్జ్యం: పగలు 3-52 నుంచి సాయంత్రం 5-28 వరకు. రాహుకాలం: పగలు 12-22 నుంచి పగలు 1-58 వరకు. దుర్ముహూర్తం: పగలు 11-56 నుంచి పగలు 12-48 వరకు. అమృతకాలం: ఉదయం 7-01 నుంచి ఉదయం 8-37 వరకు.



## పట్టాలు తప్పిన మరో రైలు

జార్ఖండ్‌లో హౌరా-ముంబై ఎక్స్‌ప్రెస్‌కు ప్రమాదం
ఇద్దరు మృతి.. మూడు నెలల్లో పదో ఘటన › 7

దేవభూమి గుండెకోత





# వయనాడ్ విలయం

కొండలు కరిగి ఊర్లపై ఒరిగి



## కేరళలో కొండచరియల బీభత్సం 133 మందికి పైగా దుర్మరణం

- మరో 128 మందికి గాయాలు.. శిథిలాల కింద చిక్కుకున్న వందల మంది!
- సహాయం కోసం ఆర్తనాదాలు.. కాపాడాలంటూ బంధువులకు ఫోన్‌కాల్స్
- చలియార్ నదిలో తేలుతున్న మృతదేహాలు.. ఎటుచూసినా వికల దృశ్యం
- రెస్క్యూ పనిలో ఆర్మీ, నేవీ, ఎన్డీఆర్ఎఫ్.. వర్షాలతో సహాయ చర్యలకు ఆటంకం

**600**
వరద, బురద ప్రవాహంలో గల్లంతైన వలస కూలీలు

*దేవభూమి ఘోరవిపత్తుతో వణికిపోయింది. 2018 ఉదంతం మరిచిపోకముందే మహా జలవిలయం మరోసారి ముంచెత్తింది. వయనాడ్ జిల్లాల్లో కొండలు కరిగేంతగా కురిసిన కుండపోతవానకు బురద, వరద కలిసి ఊర్లను ముంచెత్తింది. రాత్రికి రాత్రి విరుచుకుపడ్డ కొంచరియలు, ఉప్పెనలా ముంచుకొచ్చిన వరదతో మూడు గ్రామాలు తుడిచిపెట్టుకు పోయాయి. ఈ విలయంలో 133మందికి పైగా మృత్యువాతపడగా, 600మంది వరకు గల్లంతయ్యారు. శిథిలాల కింద చిక్కుకున్నవారి కోసం రెస్క్యూ బృందాలు శ్రమిస్తున్నాయి.* › 7

కనీవినీ ఎరగని జల విపత్తు

**57 cm**
48 గంటల్లో కురిసిన వాన

దేవభూమిలో ఊహకందని విషాదం.. భారీగా ప్రాణ, ఆస్తి నష్టం

**3**
నాలుగు గంటల వ్యవధిలో మూడుసార్లు విరిగిపడిన కొండచరియలు

# ధాన్యం స్కాం.. 1100 కోట్లు!



- కొనుగోలులో భారీ కుంభకోణం.. సభాసంఘం వేయాలని బీఆర్ఎస్ పట్టు
- ససేమిరా అన్న సర్కారు.. రికార్డులు సభాపతి ముందు ఉంచేందుకూ నో
- వెల్‌లోకి దూసుకెళ్లిన ఎమ్మెల్యేలు.. స్పీకర్ పోడియం ముందు బైఠాయింపు
- విచారణకు తిరస్కరించిన ప్రభుత్వం.. సభనుంచి బీఆర్ఎస్ సభ్యుల వాకౌట్
- ధాన్యం టెండర్లలో పారదర్శకతకు పాతరేశారు.. సర్కార్ తీరుపై కేటీఆర్ ఫైర్

హైదరాబాద్, జూలై 30 (నమస్తే తెలంగాణ): ధాన్యం కొనుగోలు కుంభకోణంపై మంగళవారం అసెంబ్లీ అట్టుడికింది. పౌరసరఫరాలశాఖలో జరిగిన అవినీతిని బయటపెట్టాలని బీఆర్ఎస్ పట్టుబట్టింది. రూ.1100 కోట్ల గోల్‌మాల్ నిగ్గుతేల్చాలని నిలదీసింది. ఈ వ్యవహారంలో సభాసంఘం వేయాలని డిమాండ్ చేసింది. ధాన్యం కొనుగోలుకు సంబంధించిన రికార్డులను స్పీకర్ ముందు ఉంచాలని పట్టుబట్టింది. బీఆర్ఎస్ లేవనెత్తిన అంశాలను సర్కారు తిరస్కరించింది. సభాసంఘం వేయబోమని ప్రకటించింది. దీంతో సర్కారు తీరుకు నిరసనగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. సభాసంఘం వేయాల్సిందేనని పట్టుబట్టారు. ప్రభుత్వం తమ డిమాండ్లను ఎంతకూ పరిగణనలోకి తీసుకోకపోవడంతో మాజీ మంత్రి కేటీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వెల్‌లోకి దూసుకెళ్లారు. ప్రభుత్వం తీరుకు నిరసనగా నినాదాలు చేశారు. ప్రభుత్వం మొండివైఖరి వీడాలని డిమాండ్ చేశారు. ప్లకార్డులు పట్టుకుని స్పీకర్ పోడియం ముందు బైఠాయించారు. దీంతో సభలో కొద్దిసేపు ఏం జరుగుతున్నదో తెలియని అయోమయం నెలకొన్నది. అయినా ప్రభుత్వం స్పందించకపోవడంతో కేటీఆర్ ప్రభుత్వ తీరును నిరసించారు. రూ.1100 కోట్ల అవినీతిపై తమ వద్ద స్పష్టమైన ఆధారాలు ఉన్నాయని, సభాసంఘం వేస్తే నిజానిజాలు నిగ్గుతేలుతాయని చెప్పారు. అయినా ప్రభుత్వం స్పందించకపోవడంతో సభ నుంచి వాకౌట్ చేశారు. అనంతరం 19 పద్దులకు సభ ఆమోదం తెలిపింది. స్పీకర్ సభను బుధవారానికి వాయిదా వేశారు.

### ప్రభుత్వం బుల్డోజ్ చేస్తున్నది

శాసనసభలో సివిల్ సప్లయ్‌శాఖకు సంబంధించిన పద్దులపై జరిగిన చర్చలో ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుపై కేటీఆర్ మండిపడ్డారు. ప్రజలకు సన్న బియ్యం ఇస్తే ప్రభుతాన్ని అభినందిస్తామని, కొత్త రేషన్‌కార్డులు జారీని స్వాగతిస్తామని చెప్పారు. కొత్త సభ్యులు 57 మంది ఉన్నారని, ఏ సభలో అయినా ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రతిపక్షం చెప్పడానికి అవకాశం కల్పించాలని, దానికి ప్రభుత్వం ఏకీభవించవచ్చు, విభేదించవచ్చు అని పేర్కొన్నారు. సభలో డిస్కషన్.. డిబేట్.. డీసెంట్‌గా జరగాలని సూచించారు. బీఆర్ఎస్ హయాంలో 6.47 లక్షల రేషన్‌కార్డులు ఇచ్చామని చెప్తుంటే ఒక్క రేషన్‌కార్డు కూడా ఇవ్వలేదని ఎలా అంటారని నిలదీశారు. రేషన్‌కార్డుల పంపిణీ సందర్భంగా నల్లగొండలో గొడవలు కూడా జరిగిన విషయాన్ని గుర్తుచేశారు. మ్యానిఫెస్టోలో దొడ్డువడ్లకు రూ.500 బోనస్ ఇస్తామని చెప్పడంపై బీఆర్ఎస్ సభ్యుడు గంగుల కమలాకర్ ప్రశ్నించడాన్ని బుల్డోజ్ చేశారని › 2వ పేజీలో



ధాన్యం కొలుగోళ్లపై ప్రభుత్వం సభాసంఘం వేయకపోవడాన్ని నిరసిస్తూ సభ నుంచి వాకౌట్ చేసి మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు

### 750 కోట్లు అదనంగా వసూలు

- 35 లక్షల టన్నుల్లో 35 కిలోలూ ఎత్తలే
- మొత్తం వ్యవహారంలో నలుగురికే లబ్ధి
- సర్కారుపై గంగుల తీవ్ర ఆరోపణ › 2



## దద్దరిల్లిన కోఠి

- జీతాలు పెంచాలంటూ ఎన్‌హెచ్‌ఎం కాంట్రాక్ట్ ఉద్యోగుల మహా ధర్నా
- వేలాదిగా తరలివచ్చి కమిషనర్ ఆఫీస్ ముట్టడి › 5
- కోఠి ప్రధానమార్గం బంద్



## విద్యుత్తు విచారణ కమిషన్ కొత్త చైర్మన్‌గా జస్టిస్ లోకూర్

రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు › 8


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN | Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| | | |
|---|---|---|
| 12 Eggs Retail Rate ₹ 62 | Ex Farm Live Bird kg 94 | Dressed with Skin kg 168 |
| | Retail Live Bird kg 116 | Skin Less kg 191 |

Conditions Apply.
Issued in the interest of consumers





## భాకర్ డబుల్ ధమాకా



## మను అ'ద్వితీయం'

- ఒకే ఒలింపిక్స్‌లో 2 పతకాలు కైవసం
- పారిస్‌లో యువ షూటర్ అరుదైన రికార్డు
- స్వతంత్ర భారతంలో తొలిఅథ్లెట్‌గా ఘనత
- వ్యక్తిగత, మిక్స్‌డ్ విభాగాల్లో కాంస్యం › 12
- సరబ్‌జ్యోత్‌తో కలిసి భాకర్ కంచు మోత



## 24 గంటల్లో మూడు రేప్‌లు

- రాజధాని సమీపంలో నిర్భయ తరహా ఘటన
- కదులుతున్న బస్సులో మహిళపై అఘాయిత్యం
- చంటిబిడ్డతో నిద్రిస్తుండగా డ్రైవర్ లైంగికదాడి
- వనస్థలిపురంలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగినిపై గ్యాంగ్‌రేప్
- నల్లగొండ జిల్లాలో దివ్యాంగురాలిపై దారుణం

### రాష్ట్రంలో మహిళలకు భద్రతేది?

- దారుణాలపై సర్కార్ స్పందించాలి: హరీశ్ › 6

# ఆగస్టు చివరికల్లా 2లక్షలు మాఫీ

- వచ్చే నెలలో రైతులందరికీ రుణవిముక్తి
- రెండో విడుతలో 6.4 లక్షల మందికి మాఫీ
- రైతుల ఖాతాల్లో రూ.6,198 కోట్లు జమ
- 12 రోజుల్లో 12వేల కోట్లు మాఫీ చేశాం
- అన్నదాతల సంతోషం చూస్తుంటే నా జన్మ ధన్యమైంది: సీఎం రేవంత్‌రెడ్డి
- త్వరలో పంటల బీమా అమలు: భట్టి



హైదరాబాద్, జూలై 30 (నమస్తే తెలంగాణ): ఆగస్టులో దేశానికి స్వాతంత్ర్యం వచ్చినట్టే.. ఈ ఏడాది ఆగస్టులో రాష్ట్రంలోని రైతులందరూ రుణ విముక్తులై స్వేచ్ఛను పొందుతారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ ఏడాది జూలై, ఆగస్ట్ దేశ చరిత్రలోనే లిఖించదగ్గ నెలలని అభివర్ణించారు. మంగళవారం మధ్యాహ్నం ఆయన అసెంబ్లీ ప్రాంగణం నుంచి రెండో › 3వ పేజీలో



## బీఆర్ఎస్‌లోనే బండ్ల

- త్వరలోనే కేసీఆర్‌ను కలుస్తా: కృష్ణమోహన్‌రెడ్డి
- తన మనసు బీఆర్ఎస్‌లోనే ఉన్నదని వ్యాఖ్య › 3
- కేటీఆర్, ముఖ్య నేతలతో గద్వాల ఎమ్మెల్యే భేటీ